జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 11-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 124 పేజీలు: 4 వెల: రూ.7

# ఇదేమి హాస్టల్...!

**మీ పిల్లలు అయితే ఇందులో ఉంటారా**
**పేదలు అంటే అంత చులకనా**
**పెచ్చులూడుతున్నా పట్టించుకోరా**
**ఇంకెన్నాళ్లీ నరకం**
**భయాందోళనలో వాడపాలేం హాస్టల్ విద్యార్థినులు**




సోంపేట, సెప్టెంబర్ 10 (వార్త): సోంపేట మండలం వాడపాలెం కొత్తూరు మత్స్యకార గ్రామంలో 1985లో పేద పిల్లలకు విద్యను అందించేందుకు బాలికల వసతి గృహం ఏర్పాటు చేశారు. ఇందులో ఆరు నుంచి 10 వరకు 80 మంది వివిధ ప్రాంతాలకు చెందిన




బాలికలు చదువుతున్నారు. వార్డెన్‌లు మారుతున్నారు. జిల్లా బిసి సంక్షేమ అధికారులు ఇప్పటిదాకా ఎందరో మారారు, కానీ ఈ భవనం రూపురేఖలు మాత్రం ఏమాత్రం మారలేదు.

ఇందుకు ప్రధాన కారణం నాటి నుంచి నేటి వరకు ఉన్న పాలకుల నిర్లక్ష్య వైఖరి పట్టింపు లేని తనమేనని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉన్న గదులన్నీ చాలా శిథిలావస్థకు చేరి చాలా కాలమైంది. పెచ్చులూడుతున్నా పట్టించికోని దిక్కుమాలిన శాఖ ఇదేనని, గ్రామస్తులు, ఆ పిల్లల తల్లిదండ్రులు ఆ శాఖ అధికారులు, తీరుపై శాపనార్థాలు పెడుతున్నారు. అసలు ఇవి ఆడపిల్లలు చదువుకునే గదులేనా ! మీ పిల్లలు అయితే ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునేందుకు స్తోమత లేక అనేకమంది పేద వర్గాలు చెందిన పిల్లలు ఇందులో చేరారు. సరైన విద్య వైద్యం కల్పించాలని పాలకులు పదేపదే ప్రగల్భాలు పలుకుతున్నారు తప్పితే వాస్తవంగా ఈ భవనాలు వంక చూస్తే అవేమీ కనిపించట్లేదు. జిల్లాలో ఇంత దారుణమైన పరిస్థితుల్లో ఉండే భవనాలు మరెక్కడా కూడా లేవు అని గ్రామస్తులు అధికారులకు పదేపదే విజ్ఞప్తులు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరుయ్యాడు. హాస్టల్ ఉన్న వంటగదులు మిగతా రూములు చూసేవారికి ఇది హాస్టలేనా అని సందేహం కలగకమానదు . తక్షణమే ఈ భవనాన్ని తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ పట్టించుకోవట్లేదు. వెంటనే ఇక్కడ పిల్లల్ని వేరే చోటికి తరలించకపోతే జరగరాని సంఘటనలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. స్థానిక ఎమ్మెల్యే అశోక్ స్పందించి హాస్టల్ పిల్లలను వేరేచోటికి తరలించి వారికి రక్షణ కల్పించాలని గ్రామ ప్రముఖులు వాసుపల్లి అశోక్, తోట శ్రీరామ్, ఎస్వీఎల్ఎన్ చంద్రావతి ,విద్యార్థినులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## గంగపుత్ర యువత ఆధ్వర్యంలో భజన

గార, సెప్టెంబర్ 10 (వార్త): గార మండలం పోర్ట్ కడంగపట్నం, వాడపాలెం గ్రామంలో వంశధార నదీ తీరాన వేంచేసియున్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో భాద్రపద శుద్ధ సప్తమి పురస్కరించుకొని స్వామివారికి ప్రాతః కాలమున పంచామృతాలతో భక్తులు మంగళవారం అభిషేకములను జరిపించారు. భాగంగా ఈ మందిరంలో గణపతి నవరాత్రుల సందర్భంగా సాయంత్రం వాడపాలెం, బందరువానిపేట భజన బృందాలచే కడు రమ్యంగా గీతములను ఆలపించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర యువత, భక్తులు విరివిగా పాల్గొన్నారు.



### కే.కొత్తూరు పిహెచ్‌సి ఆశా వర్కర్లకు

# వేధింపుల పర్వం

**ఆశా వర్కర్ ఆత్మహత్య ప్రయత్నం**
**ఏఎన్ఎం హేమలత ఎంఎల్ హెచ్‌పి కమల వేధింపులతో ఆత్మహత్య ప్రయత్నం చేసినట్టు వెల్లడి**
**కె.కొత్తూరు పిహెచ్సి ముందు ఆశ వర్కర్ల ధర్నా**
**బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆశ వర్కర్ల డిమాండ్**
**బాధితురాలికి న్యాయం చేసి మెరుగైన చికిత్స అందించాలి**
**అధికారులు తీరు మార్చుకోకపోతే మూకుమ్మడిగా 71 మంది రాజీనామా చేస్తాం**







టెక్కలి, సెప్టెంబర్ 10 (వార్త): టెక్కలి మండలంలో కె.కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొందరు సిబ్బంది తమ విధులకు డుమ్మా కొడుతూ ఆ బాధ్యతను సైతం ఆశ వర్కర్లపై నెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక ఆశ వర్కర్ ఆత్మహత్య ప్రయత్నం చేసి కొన ఊపిరితో కొట్టమిట్టాడుతోంది. ఇప్పటికే ఈ పీహెచ్సీ పరిధిలో ఇద్దరు ఆశ వర్కర్లు పీహెచ్సీ సిబ్బంది వేధింపులు తట్టుకోలేక రాజీనామా చేశారు. మరికొందరు కూడా రాజీనామాకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓ ఆశా వర్కర్ ఆత్మహత్య ప్రయత్నం చేయడం సంచనంగా మారింది ఇందుకు సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. కే.కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఏఎన్ఎం హేమలత, ఎమ్మెల్యే హెచ్‌పి కమల వేధింపులు భరించలేక టెక్కలి సచివాలయం-3 పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త సనపల సరస్వతి సోమవారం ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న విషయం ఇప్పుడు సంచనంగా మారింది. ప్రస్తుతం టెక్కలి ఏరియా ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య పోరాటం చేస్తుంది. దీంతో మంగళవారం కె కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్ల యూనియన్, ఏపీ వాలంటరీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సి ఐ టి యు అనుబంధం) ధర్నా చేశారు. ఆశ కార్యకర్త ఆత్మహత్య ప్రయత్నానికి గల కారణమైన ఏఎన్ఎం హేమలత ఎం ఎల్ హెచ్ పి కమల పై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, ఏం ఎల్ హెచ్ పి వేధింపులే ఆత్మహత్య ప్రయత్నానికి కారణమని కుటుంబ సభ్యులతో పాటు ఆశా కార్యకర్తలు ఆరోపించారు. ఆస్పత్రి వైద్యులు ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలను కుటుంబ సభ్యులను నచ్చ చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వీరు వెనుక తగ్గలేదు . ఈ మేరకు సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తక్షణమే వాళ్ళని విధులను తప్పించాలని ఫిర్యాదు అందించారు. సూటి పోటి మాటలు, వికార తిట్లు, బూతుల కూతలు భరించలేక ఆశా సరస్వతి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలు సరస్వతీకి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సరస్వతికి తక్షణమే న్యాయం చేయకపోతే మూకుమ్మడిగా 71 మంది ఆశా కార్యకర్తలం రాజీనామా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు ధనలక్ష్మితో సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, పలువురు ఆశ వర్కర్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



---

### ఆగస్టు నెల జీతం

# వరద బాధితులకు విరాళం



## ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస, సెప్టెంబర్ 10 (వార్త): తుఫాను తాకిడికి విలవిల లాడుతున్న విజయవాడ వరద బాధితులకు తన ఆగష్టు నెల వేతనాన్ని విరాళంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రకటించారు. వరద బాధిత ప్రాంతాలు కోలుకోవడానికి ముఖ్యమంత్రి రాత్రింబవళ్ళు కష్టపడుతున్నారని, తన వంతు సహకారం అందజేయడం బాధ్యతగా భావిస్తున్నాను పేర్కొన్నారు. మానవత్వ విలువలతో ప్రతి ఒక్కరూ దాతృత్వం చూపించాల్సిన సమయం వచ్చిందని ప్రజలను కోరారు. ఆహర్నిసలు బాధితుల సంక్షేమానికై కష్టపడుతున్న ముఖ్యమంత్రి



చంద్రబాబుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు చేయాలని కోరారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక






# నాట్యగురువు శైలజకు అమెరికన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు

## మందసకు మరో అరుదైన రికార్డు వెల్లువెత్తుతున్న అభినందనలు

మందస, సెప్టెంబరు 10 (వార్త): మందసకు మరో అరుదైన అవకాశం దక్కింది. గతంలో క్రీడలతో పాటు వివిధ రంగాల్లో మందసకు చరిత్ర పుటల్లో అవకాశం కల్పించారు. నృత్యంలో మాత్రం గుర్తింపు రాలేదు. నాట్య గురువు నారాయణశెట్టి శైలజ మందసలో నాట్యంలో శిక్షణను ప్రారంభించినప్పటి నుంచి అంచెలంచెలుగా మందస కీర్తి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తోంది. ఈ మేరకు ఇటీవల వారణాసిలో జరిగిన ఇంటర్నేషనల్ మ్యూజిక్ డాన్సర్స్ అసోసియేషన్లో శైలజ తన విద్యార్థులతో ప్రదర్శించిన నృత్యానికి అమెరికన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు సాధించి, అవార్డును సొంతం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... మందస పట్టణంలోని శ్రీసాయిమెహెర్ నృత్య కళాక్షేత్రం అంచెలంచెలుగా ప్రతిభ చాటుకుంటోంది. నాట్యగురువు నారాయణశెట్టి శైలజ ఆధ్వర్యంలో పలు అవార్డులు, రివార్డులు పొందిన ఈ బృందం మరో అవార్డును సొంతం చేసుకుంది. ఇటీవల కాశీ పట్టణంలో ఇంటర్నేషనల్ మ్యూజిక్, డాన్సర్స్ అసోసియేషన్(ఐసీఎండీఏ) మెగా ఈవెంట్ పోటీల్లో శ్రీసాయి మెహెర్ నృత్య కళాక్షేత్రం బృందం పాల్గొంది. లాస్యప్రియ, డింపుల్, అక్షయ, మోక్షిత, శర్వాణిలతో కూడిన నాట్య కళాకారులు ప్రదర్శించిన శివ తాండవం నాట్య ప్రదర్శనకు అమెరికన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ స్థానం దక్కించుకున్నారు. నాట్య బృందానికి నాయకత్వం వహించిన శైలజకు అవార్డును నిర్వాహకులు అందజేశారు. ఎన్నడూలేని విధంగా మందసకు నాట్యంలో అవార్డులు దక్కడం విశేషం. అంతర్జాతీయ స్థాయిలో నాట్యంలో మందసకు గుర్తింపు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీసాయిమెహెర్ నృత్య కళాక్షేత్రం నాట్యగురువు నారాయణశెట్టి శైలజ, నాట్యకళాకారులు లాస్యప్రియ, డింపుల్, అక్షయ, మోక్షిత, శర్వాణిలకు స్థానికులు అభినందనలు తెలిపారు.




## మృతుల కుటుంబాలను

# పరామర్శించిన కలమట




కొత్తూరు, సెప్టెంబరు 10 (వార్త): నియోజక వర్గంలోని పలు మండలాలకు చెందిన తెలుగుదేశం కార్యకర్తలు, కలమట అభిమానులు ఇటీవల కాలంలో ఆరోగ్య పరిస్థితులు బాగోలేక మృతి చెందటం జరిగింది. ఇది తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు వారి యొక్క నివాసాలకు వెళ్లి పరామర్శించటం జరిగింది.

హిరమండలం మేజర్ పంచాయతీకి చెందిన ఎందవ నాయుడు తండ్రి అలాగే ఇదే మండలానికి చెందిన నేతింటి శంకర్ తల్లి ఇటీవల కాలంలో మరణించటంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.

అదేవిధంగా పాతపట్నం మండల కేంద్రానికి చెందిన తోనంగి నిరంజన్ పట్నాయక్ సోదరుడు, మెలియాపుట్టి మండలం సంతలక్ష్మి పురం పంచాయతీ మాజీ సర్పంచ్ కొండాల సత్యం భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించినందున వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కొత్తూరు మండలం నీలకంఠాపురం గ్రామ సర్పంచ్ ఆరోగ్యం బాగులేనందున వారి కుటుంబానికి పరామర్శించడం జరిగినది.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## శ్రీముఖలింగం సర్పంచ్‌కు మాతృ వియోగం



జలుమూరు, సెప్టెంబరు 10(వార్త): శ్రీముఖలింగం సర్పంచ్ తమ్మన్నగారి సతీష్ మాతృమూర్తి ఇందుమతి మంగళవారం స్వర్గస్తులయ్యారు. ఈమె పార్థీవదే హానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబు, మండల అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, ప్రధాన కార్య దర్శి బగ్గు గోవింద, సీనియర్ నాయకులు కింజరాపు సత్యనారాయణ, పంచిరెడ్డి రామచంద్రరావు గారు, మాజీ సర్పంచ్ తర్ర బలరాం, దేవా, దాలయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్ల పక్కన చెత్తకుప్పలు.. వాహనదారులకు తిప్పలు



నరసన్నపేట, పోలాకి శివారున కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డు పక్కల చెత్త కుప్పలు, ఆవుపేడ, గడ్డి వేస్తున్నారు. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వర్షాకాలంలో ఈ చెత్త కుప్పలు కరిగి రోడ్డుపైకి రావడం వల్ల రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నామని వారు వాపో తున్నారు. ఈ విషయమై అధికారులు స్పందించి రోడ్డు సైడ్ ఉన్న చెత్త కుప్పలను తొలగించి, వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-నరసన్నపేట

# ఆదివాసీలపై పాలకుల కుట్రలను ప్రతిఘటించాలి



పలాస, సెప్టెంబరు 10(వార్త): ఆది వాసీలను అంతమొందించే పాలకుల కుట్రలను ప్రతిఘటించడమే అమర వీరులకు నిజమైన నివాళి అని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు తాండ్ర ప్రకాష్ పిలుపునిచ్చా రు. విప్లవ పోరాట యోధులు కామ్రేడ్ కుమారన్న, సీతారాముల 26వ వర్ధంతి మంగళవారం పలాస మండలం పెద గంతరలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ మధ్య భారతదేశంలో కార్పొరేటీకరణ, సైనిక ీకరణను శక్తివంతంగా ఎదుర్కొంటున్న ఆదివాసులను చంపేయాలనే దుర్మా ర్గపు కుట్రలో భాగంగానే 'ఆపరేషన్ కగార్' అనే అంతిమ యుద్ధాన్ని మతో న్మాద ఆరెస్సెస్, బీజేపీ పాలకులు నడు పుతున్నారని ఆరోపించారు. పీడిత, అస్తిత్వ ప్రజలను విముక్తి దిశగా నడి పించే, కార్పొరేటీకరణను సమరశీ లంగా ఎదుర్కొనే విప్లవోద్యమాన్ని నిర్మి స్తేనే పాలకుల దుర్మార్గాలను నిలువ రించగలమన్నారు. స్మారక కమిటీ అధ్య క్షుడు గౌరకల బాలకృష్ణ మాట్లాడుతూ శ్రీకాకుళ సాయుధ గిరిజన, రైతాంగ పోరాటంలో ఎర్రజెండాని తుది శ్వాస వరకూ సమున్నతంగా నిలబెట్టిన నక్స ల్బరీ తరం విప్లవ యోధుడుగా కుమా రన్న చరిత్రలో నిలిచిపోయారని, కొని యాడారు. ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ)జిల్లా అధ్యక్షురాలు సవలా పురపు కృష్ణవేణి మాట్లాడుతూ మతో న్మాద పాలకులు అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యహింస పెరిగిందని, మహి ళలకు రక్షణ లేకుండా పోయింద న్నారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కార్పొరేట్ దోపిడీకి వంత పాడుతున్న మోదీ పాలనకు వత్తాసు పలకడం శోచనీయమన్నారు. పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ మాట్లాడుతూ ప్రజా ఉద్యమ నాయకులపైన 'ఉపా' చట్టం ప్రయోగించి నిర్బంధిస్తున్నారని విమ ర్శించారు. పీవైఎల్ జిల్లా కన్వీనర్ సార జగన్ మాట్లాడుతూ ఉద్దానం జీడి, భూ సమస్యలపైన కుమారన్న పోరాట దారి వేశారన్నారు. స్మారక కమిటీ కార్యదర్శి పోతనపల్లి మల్లేశ్వరరావు, సభ్యులు, పలు ప్రజా సంఘాల నాయకులు అరు ణ, నీలకంఠం, సన్యాసిరావు, నేతింటి నీలంరాజు, కుత్తుం వినోద్, బర్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మత్స్యకార సొసైటీ ఎన్నికల్లో మద్దతివ్వండి

- **ఎమ్మెల్యేలు శిరీష, అశోక్‌ను కోరిన చీకటి శ్రీరామ్**





బ్రపుకొత్తూరు, సెప్టెంబరు 10 (వార్త): త్వరలో జరిగే జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్ష ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారుగా పోటీకి బుడగట్ల పాలెనికి చెందిన చీకటి శ్రీరామ్ సిద్ధప డుతున్నారు. దీంతో ఆయన మంగళవా రం పలాస నియోజకవర్గ మత్స్య కార నాయకులతో కలసి పలాస, ఇచ్ఛాపు రం ఎమ్మెల్యేలు గౌతు శిరీష, బెందా ళం అశోక్‌ను కలిశారు. తన అభ్యర్థి త్వాన్ని పరిశీలించాల్సిందిగా కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకార భరోసా వెంటనే మంజూరు చేయాలని కోరారు.

తుఫాన్ నేపథ్యంలో.. అధికారుల సూచనలతో వేట మానేసిన మత్స్యకార్లను బాధితులుగా పరిగణించి ప్రతీ మత్స్యకార కుటుంబా నికి 25కిలోల బియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎమ్మెల్యేలు సానుకూలంగా స్పందించ డంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆయన వెంట పలాస, ఇచ్ఛాపురం టీడీపీ అధ్యక్షులు సూరాడ చంద్రమో హన్, సూరాడ మోహనరావు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి గోవిందు పాపా రావు, బడే తమ్మారావు, జిల్లా మత్స్య కార సంఘ నాయకులు గుల్ల చిన్నా రావు, సూరాడ దాసురాజు, సూరాడ ధనరాజు, బైపల్లి నారాయణ, శ్రీరంగం రాజులు ఉన్నారు.

# ముంపునకు గురైన పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే బగ్గు



నరసన్నపేట, సెప్టెంబరు 10(వార్త): వర్షాలతో పాగోడు, వెలుసోద, కొత్తూరు, కూర్మనాథపురం గ్రామాల్లో ముంపునకు గురైన పంట పొలాలను రైతులతో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం మొండిగెడ్డ పనులు చేయకపోవడం, పూడికలు తీయకపోవడంతో సుమారు 200 ఎకరాలు వర్షాలకు నీటి మునిగి పోయి పంట నష్టం జరిగిందన్నారు. రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, జరిగిన నష్టాన్ని అంచనా వేయిస్తామని అలాగే మొండి గెడ్డని అధికారుల దృష్టిలో పెట్టి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ రైతు అధ్యక్షుడు పంచిరెడ్డి రామచంద్రరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బగ్గు గోవిందరావు, సర్పంచ్ దుంగ స్వామి బాబు, కింజరాపు ప్రకాశ్, దుబ్బ రామారావు, జుత్తు అప్పలనాయుడు మండల ఏవో , ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## 'ఆత్మహత్య మంచి నిర్ణయం కాదు'



ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 10(వార్త): లక్ష్మీనర్సుపేటలోని కేజీబీవీలో మంగ ళవారం ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త డా.ఎంకే మిశ్రో మాట్లాడుతూ ఆత్మహత్య.. సమస్యలకు పరిష్కా రం కాదన్నారు. ఉద్రేకపూరకంతో ఇటువంటి నిర్ణయాలు తీసుకోకూడదని హితవు పలికారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్వో ఎంవీ అంబిక, ఉపాధ్యాయినులు బి.లక్ష్మి, బి.లక్ష్మి, బి.సాధన, బి.నిర్మల, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గుప్పిడిపేటలో కూలిన ఇల్లు



పోలాకి, సెప్టెంబరు 10(వార్త): పోలాకి మండలం గుప్పెడు పేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఓ ఇల్లు నేలకూలింది. పుక్కళ్ల నూకమ్మ ఇల్లు మంగళవారం ఉదయం కూలిపోయిందని టీడీపీ నాయకుడు నందుపల్లి దండాసి తెలిపారు. నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.


## అధికంగా నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ



పోలాకి, సెప్టెంబరు 10(వార్త): అధిక వర్షాలతో వరి పంట 33% కంటే ఎక్కు వగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీకి ప్రతిపాదనలు పంపిస్తామని వ్యవ సాయ శాఖ అధికారి శ్రీధర్ తెలిపారు. మంగళవారం ఆయన ప్రియాగ్రహారం, డీఎల్ పురం, సుసరాంలోని ముంపు పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల బీమా..పంటకోత ప్రయోగాలు పూర్తయిన తర్వాత, దిగుబడి ఆధారంగా రైతులకు వస్తుందన్నారు.

## లుకలాంలో పారిశుధ్య పనులు

నరసన్నపేట, సెప్టెంబరు 10(వార్త): లుకలాం పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులను చేపడుతున్నామని పంచాయతీ కార్యదర్శి ముకుందరావు మంగళవారం తెలిపారు. మండల ప్రత్యేక అధికారి అనురాధ ఇటీవల పంచా యతీని సందర్శించారని, కాలువలో ఉన్న వ్యర్థాలను తొలగించాలని ఆదేశించార న్నారు. ఈమేరకు కూలీలతో వ్యర్థాలను తొలగించే పనులు చేపట్టామన్నారు. క్లోరి నేషన్ పనులు చేస్తున్నామని తెలిపారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కంకర అక్రమ తవ్వకాలు చేస్తే చర్యలు



పలాస, సెప్టెంబరు 10(వార్త): కొండలు తవ్వేసి కంకరను నిబంధనలకు భిన్నంగా తరలిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హెచ్చరించారు. పర్యావరణానికి విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోనని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. గత వైసీపీ పాలకుడు కొండలను గుండు చేసేసి పచ్చదనం లేకుండా చేశారని దుయ్యబట్టారు. కొండలను గుల్ల చేసి, అక్రమంగా కంకర తరలిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అక్రమాలకు వినియోగించిన వాహనాలను సీజ్ చేయాలన్నారు. అక్రమంగా తవ్వకాలు చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

## కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు



వజ్రపుకొత్తూరు, సెప్టెంబరు 10(వార్త): క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని గోవిందపురం పీహెచ్‌సీ మాజీ చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ అన్నారు. వినాయక చవితి పురస్కరించుకొని టీడీపీ గ్రామ అధ్యక్షుడు మదనాల జోగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొ కబడ్డీ పోటీలకు వారు ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మొదటి బహుమతిని కొండూరు, రెండో బహుమతిని కిడిసింగి, మూడో బహుమతిని సెవెన్ లైన్స్ (నరసన్న పేట), నాలుగో బహుమతి కవిటి అగ్రహారం జట్లకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కూటమి నేతలు, యువకులు, గ్రామస్తులు, కృష్ణార్జున టీం సభ్యులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించండి



పలాస, సెప్టెంబరు 10(వార్త): ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20 వేలు రైతులకు అందించాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు కాశీబుగ్గ సంత మైదానంలోని సచివాలయం అధికారులకు రైతు సంఘాల నాయకులు టి.అజయకుమార్, ఎం.రామారావు తదితరులు వినతిపత్రం సమర్పించారు. కౌలు రైతులకు కూడా రైతులకు అందించే అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టి.సింహాద్రి, టి.గణపతి, డి.శ్రీనివాస్, ఎన్.గణపతి, దాలమ్మ మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంతోష్ కుటుంబాన్ని ఆదుకుంటాం



మెళియాపుట్టి, సెప్టెంబరు 10(వార్త): ఇటీవల కురిసిన వర్షాలకు తన ఇంటి గోడను కోల్పోయి నిరాశ్రయుడైన సంతోష్ బిశ్వాల్ బాధిత కుటుంబానికి అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులతో మాట్లాడి కృషి చేయనున్నట్టు బీజేపీ పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి సలాన శరత్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన గంగరాజపురంలోని సంతోష్ బిస్వాల్ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గోడ ఎలా పడిపోయిందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం ద్వారా ఇల్లు మంజూరుకు ప్రభుత్వానికి నివేదించాలని తహసీల్దార్‌కు ఫోన్లో నివేదించారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు నక్క వెంకటరమణ, జిల్లా కార్యదర్శి సలాన రాఘవరావు, వనజంగి రమేష్, కూటమి నాయకులు చక్రి, పోలు నాయుడు తదితరులు ఉన్నారు.

## హెచ్‌ఎంలు, సీఆర్‌ఎంటీలతో సమీక్ష

నరసన్నపేట, సెప్టెంబరు 10(వార్త): నరసన్నపేటలోని హెచ్‌ఎంలు, సీఆర్‌ఎంటీలతో మంగళవారం ఎంఈవోలు శాంతారావు, దాలినాయుడు స్కూల్ కాంప్లెక్స్ రీఆర్గనైజేషన్ నిమిత్తం సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్యను బట్టి ఆయా పాఠశాలలకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి పాఠశాలలో నాణ్యమైన విద్యను, ఆహారాన్ని అందించేలా పనిచేయాలని కోరారు. ప్రతి పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.



# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపండి




పలాస, సెప్టెంబరు 10(వార్త): మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు విడనాడి, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే నడపాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక, రైతు సంఘాల పిలుపు మేరకు మంగళవారం వారు కాశీబుగ్గ బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్.గణపతి (సీఐటీయూ), సీహెచ్ వేణుగోపాల్ (ఏఐటీయూసీ) తదితరులు మాట్లాడుతూ అనేకమంది త్యాగాలతో 33 వేల ఎకరాల భూమి సమాకూర్చి, 32 మంది బలిదానంతో విశాఖ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటైందని తెలిపారు. కార్పొరేట్ల కనుసన్నల్లో నడుస్తున్న మోదీ..ఉక్కు పరిశ్రమను అమ్మేయడానికే నిర్ణయించడం ఎవరి ప్రయోజనం కోసమో తేల్చాలని డిమాండ్ చేశారు. విభజన చట్టం అమలు చేయకుండా ఏపీని మోసం చేసిన మోదీ రాష్ట్రానికే తలమానికమైన ఈ పరిశ్రమను కూడా అమ్మేస్తామంటే ఏపీ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఐదు వేల కోట్లు పెట్టుబడి పెడితే యాభై ఎనిమిది వేల కోట్లు ప్రభుత్వానికి ఉక్కు పరిశ్రమ డివిడెంట్లు రూపంలో అందించిందని చెప్పారు. విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించకుండా నష్టాలలోకి నెట్టేసి అమ్మేయాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విశాఖ ఉక్కును అమ్మకాన్ని నిలువరించాలని, లేదంటే రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రమే కొనుగోలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పోరాడాలని హితవు పలికారు.

కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు టి.జయకుమార్, డి.శ్రీనివాస్, ఎం.రామారావు, టి.సన్యాసిరావు పి.నాగేశ్వరరావు, ఎన్.ఢిల్లేశ్వరి, జి.వాసుదేవరావు,కె.దుష్యంతు, టి.సింహాద్రి, బి.శశిరేఖ, స్వాతి, పుణ్యవతి, సాయమ్మ, తిరుపతి పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీల విజేతలు వీరే



ఇచ్ఛాపురం, సెప్టెంబరు 10(వార్త): గణేష్ ఉత్సవాల సందర్భంగా ఈదుపురం ఆసి వీధి బేతాళ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీల విజేతలను కమిటీ సభ్యులు ప్రకటించారు. క్విజ్ ప్రథమస్థానం గోకర్ణపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ద్వితీయస్థానం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తృతీయ స్థానం కవిటి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల దక్కించుకున్నాయి. వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి పి.జయలక్ష్మి.. ఏపీ మోడల్ స్కూల్, రాజపురం, ద్వితీయ బహుమతి కె.జగన్.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూర్జపాడు, తృతీయ స్థానం కె.రజనీ..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లొద్దపుట్టి దక్కించుకున్నారు. డ్రాయింగ్‌లో ప్రథమ స్థానం బసవ లిఖిత..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆర్.బెలగాం, ద్వితీయ స్థానం బి.తనూజ కైవసం చేసుకున్నారు. వీరికి మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్తు వరప్రసాదరావు, వైస్ ఎంపీపీ దువ్వ వివేకానందరెడ్డి, వార్డు మెంబర్ ఉప్పాడ నాగమ్మ, నర్తు గంగయ్య, దుక్క నీలాద్రి రెడ్డి, ఉప్పాడ ఈశ్వరరావు, ఆశి లోహిదాస్, దుక్క కుబేరుడు, యర్రయ్య, ఆసి రామారావు, ఆసి కృష్ణమూర్తి, ఆసి శంకర్, ఉప్పాడ సోమేష్, వెంకటరావు, రాయపూడి దేవరాజు, ఆసి జగన్నాథం పాల్గొన్నారు. క్విజ్ మాస్టర్లుగా ఆసి రుద్రకుమార్, ఆసి విశ్వనాథం వ్యవహరించారు. కార్యక్రమంలో రాయపూడి యాదవరావు, ఆసి మోహనరావు, దువ్వ రాంబాబు, దుక్క ఢిల్లేశ్వరరావు, ఆసి రామకృష్ణ, ఉప్పాడ తులసి, దువ్వ శ్యాంబాబు, మూర్తిరాజు, ఆసి శివ, శివకృష్ణ, ఆసి రవి పాల్గొన్నారు.

# పోరాటాలతోనే వ్యవసాయక విప్లవం సాధ్యం




ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

మందస, సెప్టెంబరు 10 (వార్త): పోరాటాలతోనే వ్యవసాయక విప్లవం సాధ్యమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. మందస మండలం కొండలోగాంలో కామ్రేడ్ కుమారన్న, సీతారాముల వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వ్యవసాయక విప్లవం సాధనలో వేలాదిమంది అమరులు నేలకొరిగారన్నారు. కామ్రేడ్ కుమారన్న పీడిత, తాడిత ప్రజల కోసం మూడు దశాబ్దాలు అడవుల్లో ఆయుధం పట్టుకొని సాయుధ పోరాటం నడిపారన్నారు. హత్యలతో విప్లవోద్యమాల్ని ఆపలేరని చరిత్ర రుజువు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల్ని తాకట్టు పెట్టారన్నారు. ఆంధ్ర ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని, బడ్జెట్లో అరకొర నిధులిస్తే ప్రపంచ బ్యాంకు దగ్గర సర్దుకోవడానికి సిద్ధపడుతున్నారన్నారు. విభజన చట్టం అమలు, ప్రత్యేక హోదా, వెనకబడ్డ ఉత్తరాంధ్ర రాయలసీమలకు ప్రత్యేక రక్షణ, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తొలుత కామ్రేడ్ కుమారన్న, సీతారాముల చిత్రపటాలకు లిబరేషన్ సీనియర్ నాయకుడు మద్దిల మల్లేశ్వరరావు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్తిరి దానేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి భీమారావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుదే అంతిమ విజయం

సారవకోట, సెప్టెంబరు 10(వార్త): అక్రమ నిర్బంధంపై చంద్రబాబుదే అంతిమ విజయమని సారవకోట మండల టీడీపీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. దార్శనికుడు చంద్రబాబు గారిని తప్పుడు కేసులో నిర్బంధించి, సైకో జగన్ రెడ్డికి ప్రజలే ప్రజా కోర్టులో శిక్షించారన్నారు. బాబును మించిన పాలన చేస్తారని నమ్మి జనం జగన్ రెడ్డికి అధికారం అప్పగిస్తే బాబుపై కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమించారన్నారు. దీంతో ప్రజలే తిరగబడి బాబును ప్రజా క్షేత్రంలో గెలిపించారన్నారు. ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా జగన్‌కు తగిన బుద్ధి చెప్పారన్నారు. చంద్రబాబును పెళ్లి రోజు ఇబ్బంది పెట్టామని సంతోషపడ్డ జగన్.. ఈనాడు కుమార్తె పుట్టినరోజుకి లండన్ వెళ్లడానికి కోర్టులో పోరాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎవరికైనా కాలమే సమాధానం చెబుతుందన్నారు.



# గ్రామాల్లో ముమ్మరంగా వైద్య శిబిరాలు





నరసన్నపేట, నగరికటకంలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

నరసన్నపేట, సెప్టెంబరు 10(వార్త): నరసన్నపేటలోని సచివాలయంలో మంగళవారం వైద్య పరీక్షలు చేపట్టారు. మాకివలస ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన శిబిరంలో సుమారు 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఇటీవల కాలంలో వ్యాధులు వ్యాప్తి చెందుతుండడంతో వాటి నివారణ చర్యలపై సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

**నగిరికటకంలో ..**

**జలుమూరు:** నగిరికటకంలోని దేవాంగుల వీధిలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రర వైద్యాధికారి పి.సుజాత ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు చేసి, మందులు అందించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాచి వడపోసిన నీళ్లు తాగాలని, వేడివేడి ఆహార పదార్థాలు తినాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని అవగాహన కల్పించారు. ఎవరైనా రోగాల బారిన పడితసదే పీహెచ్‌సీకి తరలించాలని, లేదంటే ఆశ కార్యకర్తకు సమాచారం ఇవ్వాలని కోరారు.

**టెక్కలిపాడు, గొల్లపేటలో..**

జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చల్ల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో టెక్కలిపాడు, గొల్లపేట గ్రామాల్లో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ ప్రబలకుండా ఫ్రైడే డ్రై పాటించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దోమ తెరలు వాడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల్లోని బావుల్లో క్లోరినేషన్ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ చల్ల వంశీకృష్ణ, చిన్నరాజులు, ఆదిలక్ష్మి, స్వాతి, చిన్నారావు, రవి, వెంకటరావు, ఆశ కార్యకర్తలు శార్వాణి, అప్పలనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.




గొల్లపేటలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

## 193 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు



నరసన్నపేట, సెప్టెంబరు 10(వార్త): నరసన్నపేట మండలం మాకివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించామని ప్రధాన ఉపాధ్యాయులు గదిలి మల్లేష్ తెలిపారు. మంగళవారం స్థానిక మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నేత్ర సహాయ నిపుణులు బాలగంగాధర్ రాజు పరీక్షలు చేపట్టారు. 193 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేసి, తొమ్మిది మందికి దృష్టి లోపం ఉన్నట్టు గుర్తించామన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న ధర్మాన తేజ



సారవకోట, సెప్టెంబరు 10(వార్త): వినాయక చవితి మహెూత్సవాల సందర్భంగా కొమ్ముసరియపల్లిలో మంగళవారం భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు. అదే గ్రామంలోని కొత్తవీధిలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ బీసీ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మాన తేజ్‌కుమార్, టీడీపీ యువనాయకుడు గొంటి శంకర్, సారవకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సురవరపు తిరుపతిరావు, చల్ల ఆనందరావు, చిన్నాల సింహాచలం, కొర్ను హేమంత్, మెండ శ్రీపతి, ధర్మాన పూర్ణ, పిళ్లా నందకిషోర్, శిమ్మ మన్మథరావు, డొక్కా యాయతి, పాగోటి పాపారావు, ఇచ్ఛాపురపు సోమేశ్, త్రినాథ్, గణేష్ యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వరహాల గెడ్డపై నూతన వంతెన చేపట్టాలి



పలాస, సెప్టెంబరు 10(వార్త): బ్రాహ్మణతర్ల వరహాల గెడ్డపై నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టాలని బ్రాహ్మణతర్ల టీడీపీ నాయకులు, గ్రామస్తులు కోరారు. మంగళవారం వారు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బ్రిడ్జి కడతామని చెప్పారే తప్ప.. చేపట్టలేదన్నారు. ఈ వంతెనపై సుమారు 15 గ్రామాల ప్రజలు రాకపోకలు చేస్తున్నారన్నారు. దీనిపై ఎమ్మెల్యే శిరీష సానుకూలంగా స్పందించి వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీడీపీ నాయకులు ఆళ్ల వెంకట్రావు, వడ్డీ యాదగిరి, ఆర్.సుధాకర్, ఆళ్ల కృష్ణారావు, బమ్మిడి ఆనందరావు, తుంగాన సింహాచలం, బెండి రమేష్, నిల్ బ్రహ్మ, కొవ్వూరు ఢిల్లీ, ఎండ్ల పాపారావు తదితరులు ఉన్నారు.

## గెడ్డవానిపేట ప్రజలు అప్రమత్తం



నరసన్నపేట, సెప్టెంబరు 10(వార్త): నరసన్నపేట మండలం కొబగాం పంచాయతీ గెడ్డవానిపేట గ్రామానికి ఆనుకుని ఉన్న గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సత్యనారాయణ సూచించారు. మంగళవారం వంశధార నది ఉద్ధృతి పెరుగుతుందని సమాచారం రావడంతో మధ్యాహ్నం ఆయన ఆ గ్రామంలో సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామానికి ఆనుకుని ఉన్న ఏటిగట్టు ప్రమాదపు అంచుల్లో ఉందని చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

# క్విజ్ పోటీల్లో శ్రీబుద్ధ స్కూల్ విజయకేతనం



గార, సెప్టెంబరు 10(వార్త): వినాయక నవరాత్రుల సందర్భంగా కె.మత్స్యలేశం గ్రామంలో యువత ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో శ్రీ బుద్ధ స్కూల్, లిటిల్‌స్టార్, శాంతినికేతన్, సాందీపని, కేజీహెచ్ స్కూల్, ఎంపీ యూపీస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఏడు రౌండ్లు నిర్వహించగా ప్రతి రౌండ్ కూడా ఉత్కంఠభరితంగా సాగింది. ఈ పోటీల్లో శ్రీ బుద్ధ స్కూల్ ప్రథమ స్థానంతో విజయకేతనం ఎగురవేసింది. లిటిల్‌స్టార్ స్కూల్ ద్వితీయ స్థానం సాధించింది. ఆ గ్రామ సర్పంచ్ బి.లలిత ఎర్రన్న గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాల్గొన్న ప్రతి టీంనకు నిర్వాహకులు కన్సొలేషన్ బహుమతులతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఉప్పాడ వీధి లో ఆకట్టుకున్న వినాయకుడు

ఇచ్ఛాపురం, సెప్టెంబరు 10(వార్త): స్థానిక ఉప్పాడ వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడు అందరినీ ఆకట్టుకుంటున్నాడు. తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహిస్తున్నారు. ఐదో రోజు కుంకుమ పూజ, ఆరో రోజు అన్నదానం నిర్వహిస్తున్నట్లు కమిటీ తెలిపింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



[illegible] 532001 [illegible]
[illegible] 532001 [illegible] 9963063761, 9160000247, [illegible]016413